
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి 5 మెదక్
జిల్లాల వార్తలు
ఆదివారం 24 నవంబరు 2024



కోహీర్‌లో చలి @ 10.3 డిగ్రీలు

మెదక్ అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మెదక్ జిల్లాను చలి వణికిస్తోంది. డిసెంబరు రాకముందే ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందో అని బెంబేలెత్తిస్తున్నది. సంగారెడ్డి జిల్లాలోని కోహీర్‌లో శనివారం అత్యల్పంగా 10.3 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. న్యాల్కల్‌లో 10.8, గుమ్మడిదలలో 11.4, మెదక్ జిల్లా శివ్వంపేట లో 11.4, దామరంచలో 11.8, సిద్దిపేట జిల్లా అంగడికిష్టాపూర్‌లో 11.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

'అన్నవరం'.. సాహితీ వనం

ఆ కుటుంబంలో రచయితలు.. చిత్రకారులు



పోతారం(ఎస్) గ్రామంలోని అన్నవరం దశరథం గృహం

- ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే రాణింపు
- సాహిత్య సుగంధాలు.. దశరథం సంతానం
- మట్టి పరిమళపు అల్లిక.. పెద్దకుమారుడు దేవేందర్ కవిత్వం
- కథా రచయిత్రి పెద్దకోడలు రాజేశ్వరి దేవేందర్
- నుడికారపు కమ్మదనం .. కుమార్తె సుజాత కవిత్వం
- కవర్‌పేజీ బొమ్మలకు కేరాఫ్ చిన్నకుమారుడు శ్రీనివాస్

7



పుస్తకావిష్కరణ సభలో కుటుంబసభ్యులతో దేవేందర్

ఆ కుటుంబమే ఓ సాహిత్య పూదోట. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూనే రచనా రంగంలోనూ స్థానం సంపాదించారు. కలం కదుపుతూ పలు రచనలను వెలువరచడమే కాదు.. కుంచె కదిలిస్తూ చిత్రకళలోనూ రాణించారు. వారే అన్నవరం దశరథం కుటుంబం. ఉపాధ్యాయ వృత్తితో పాటు సైన్‌బోర్డ్ కళాకారుడిగా గతించిన దశరథం పిల్లలు సాహితీసేవలో తరిస్తున్నారు. ఆయన పెద్ద కుమారుడు ప్రముఖ కవి, రచయిత, కాలమిస్టుగా గుర్తింపు పొందిన అన్నవరం దేవేందర్ పల్లె మట్టిదనం పరిమళాన్ని దట్టించి రాసే కవితా శిఖరం. ఇంట్లోని సాహితీ వాతావరణాన్ని ఒంటబట్టించుకున్న పెద్ద కోడలు రాజేశ్వరి దేవేందర్ కలాన్ని కదిలించే కథా రచయిత్రి. కుమార్తె సుజాత మన పలుకుబడులు, నుడికారాలతో రంజింపచేసే కవిత్వ శిరోమణి. రాతలు వీరైతే.. ఆకట్టుకునే కవర్‌పేజీ బొమ్మలు వేసే చిత్రకారుడు చిన్నకుమారుడు శ్రీనివాస్.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు

శాంపిల్ సర్వే

పైలెట్ ప్రాజెక్ట్‌గా మెదక్ జిల్లా లింగ్‌సాన్‌పల్లి, నర్సాపూర్



మెదక్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. లబ్ధిదారుల వివరాల సేకరణ కోసం మెదక్ జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసింది. రెండు రోజులుగా జిల్లాలోని హవేళీఘణపూర్ మండలం లింగ్‌సాన్‌పల్లి, నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుల్లో శాంపిల్ సర్వేను నిర్వహిస్తున్నారు. ఈ నెల 15 నుంచి 20 వరకు గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల తొలి జాబితా ఖరారు చేస్తామని ప్రభుత్వం తొలుత ప్రకటించినా వాయిదా పడింది. ప్రస్తుతం సమగ్ర కుటుంబ సర్వే ముగియడంతో విధివిధానాల రూపకల్పనకు పైలెట్ సర్వే నిర్వహిస్తున్నారు. మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ శనివారం లింగ్‌సాన్‌పల్లి గ్రామంలో సర్వే సరళిని పరిశీలించారు.

నియోజకవర్గానికి 3,500 ఇళ్లు

రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇళ్ల కోసం ఇప్పటికే ప్రజాపాలనలో జిల్లావ్యాప్తంగా 1,93,169 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇంటి స్థలం ఉన్న వారికే మొదటి దశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం నాలుగు దశల్లో రూ.5 లక్షలు మంజూరు చేయనుంది. లబ్ధిదారుల ఎంపిక కోసం ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేశారు. త్వరలోనే లబ్ధిదారుల వివరాలను కేంద్ర వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయనున్నట్లు సమాచారం.

తొలిదశలో సొంత స్థలం ఉన్నవారికే

సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహాయం చేస్తాం. లింగ్‌సాన్‌పల్లిలో 153 ఇళ్లు, నర్సాపూర్‌లోని 5వ వార్డు పరిధిలో 305 ఇళ్లలో శాంపిల్ సర్వే నిర్వహిస్తున్నాం.

-రాహుల్‌రాజ్, మెదక్ కలెక్టర్

ఒక కుటుంబ ఓట్లు ఒకే చోట ఉండాలి

- రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి
- ప్రత్యేక ఓటరు నమోదు పరిశీలన



శివంపేటలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి

జోగిపేట/పుల్‌కల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఓటరు లిస్టులో ఒకే వరుస క్రమంలో చూడాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సూచించారు. సంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి అందోలు-జోగిపే రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఆన్‌లైన్ ఓటరు నమోదును పరిశీలించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఓటరు నమోదులో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని, ఓటరు నమోదు పూర్తయిన తర్వాత ఆన్‌లైన్ చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అలాగే, చౌటకూరు మండలం శివంపేటలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్డీవో పాండు, తహసీల్దారు విష్ణుసాగర్, పుల్కల్, చౌటకూర్ తహసీల్దార్లు కృష్ణ, మన్నె కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సంక్షేమమేనా?

హాస్టళ్లపై దృష్టిసారించిన సర్కారు • అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్లు

వసతులు, భోజనం నాణ్యతపై శ్రద్ధ తీసుకోవాలని ఆదేశం

సంక్షేమ హాస్టళ్లలో వసతులు, భోజనం నాణ్యతపై తరచుగా ఆరోపణలు రావడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీ స్కూళ్లల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే అంశంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, వార్డెన్లు, ప్రిన్సిపాళ్లతో కలెక్టర్లు సమీక్ష నిర్వహించారు. బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని, ముడి సరుకుల నిల్వ చేసే ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. హాస్టళ్లలో ఉన్నతాధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని సూచించారు.

ప్రతీ శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్

సంక్షేమ హాస్టళ్లను జిల్లా, మండల స్థాయి అధికారులు తరచుగా సందర్శించాలి

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చూడాలి : మెదక్ కలెక్టర్



కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశించారు. జిల్లాలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే అంశంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, వార్డెన్స్, ప్రిన్సిపాల్స్‌తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం, సరుకుల నాణ్యతను తనిఖీ చేయాలని పేర్కొన్నారు. ముడి సరుకులు నిల్వచేసే స్టోర్‌రూంను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

వంటపాత్రలను జాగ్రత్తగా శుభ్రంగా చేయాలని, తాజా కూరగాయలతో మోనూ ఆహాం సిద్ధం చేయాలని నిర్దేశించారు. భోజనం సిద్ధం అయ్యాక విద్యార్థులకు ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా వంటను రుచి చూడాలని సూచించారు. విద్యార్థులకు ఆహారంతో ఫుడ్ పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సురక్షిత మంచినీటిని అందించాలన్నారు. ఆర్వోప్లాంట్ల పనితీరును పరిశీలించాలన్నారు. వారానికి కనీసం మూడుసార్లు వసతి గృహాలను తనిఖీలు నిర్వహించి నివేదికలను అందించాలని అధికారులకు సూచించారు. ప్రతీ శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంపై అన్ని జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్, డీఎంహెచ్‌వో డాక్టర్‌శ్రీరామ్, డీఈవో రాధాకిషన్, గిరిజన, ఎస్సీ, బీసీ, మైనార్టీ సంక్షేమాధికారులు నీలిమ, శశికల, నాగరాజుగౌడ్, జమ్లానాయక్. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళా శక్తి భవనానికి రూ. 5 కోట్లు

జిల్లాకేంద్రంలో నూతనంగా నిర్మించే ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి రూ. 5 కోట్ల నిధులు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణంలోని ధ్యాన్‌చంద్ చౌరస్తా వద్ద ఐటీఐ కళాశాల వెనుక భాగంలో సర్వే నెంబర్ 145/2లో ఒక ఎకరం స్థలాన్ని కేటాయించామన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి

నాణ్యమైన భోజనం అందేలా చూడండి

వసతిగృహాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలి : సంగారెడ్డి కలెక్టర్

సంగారెడ్డి టౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): వసతిగృహాలు, పాఠశాలల్లో ఫుడ్‌పాయిజన్ ఘటనలు వెలుగుచూస్తున్న నేపథ్యంలో అధికారులు దృష్టిసారించాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో శనివారం ఆమె ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వసతిగృహాలు, పాఠశాలల పని తీరు, ధరణి పెండింగ్ సమస్యలు, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, కొత్తఓటర్ల నమోదు, ఎస్ఎస్ఆర్-2025 తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేకాధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తరచుగా సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలను తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని ఆదేశించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో తనిఖీలు నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని పేర్కొన్నారు. వంట గదుల పరిస్థితులు, బియ్యం, కూరగాయలు సరుకులను ఎక్కడ భద్ర పరుస్తున్నారో పరిశీలించాలని సూచించారు. భోజనం నాణ్యంగా లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పారిశుధ్యం తాగునీటిపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వసతిగృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు, దోమ తెరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ధరణి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

అనంతరం కలెక్టర్ ధరణి సమస్యలపై సమీక్ష నిర్వహిస్తూ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. ధరణి సమస్యలు, ప్రజావాణి సమస్యల పరిష్కారంతో పాటు నూతన ఓటరు నమోదులో రెవెన్యూ యంత్రాంగం ప్రధాన భూమిక పోషించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రూ.160 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. 1.5 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సేకరించామన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డీఆర్వో పద్మజారాణి, వ్యవసాయాధికారి శివకుమార్, సివిల్ సప్లయ్ డీఎం కొండల్‌రావు, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీఏ అదనపు పీడీ జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సదర్ సయ్యాట

మెదక్‌లో శనివారం రాత్రి సదర్ ఉత్సవాలు సందడిగా నిర్వహించారు. పట్టణంలోని పురవీధులగుండా యాదవులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాందాస్ చౌరస్తా వద్ద దున్నలతో విన్యాసాలు చేయించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, ఎంపీ రఘునందన్‌రావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

-మెదక్ అర్బన్, (ఆంధ్రజ్యోతి)



వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు



- కన్నుల పండువగా శివపార్వతుల కల్యాణం
- ముగిసిన మూడు రోజుల ఉత్సవాలు

8లో

బోనాల ఊరేగింపులో మహిళలు



భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు

చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాస శనివారం సందర్భంగా సత్యనారాయణ వ్రతాలకు భక్తులు తరలివచ్చారు. ఉదయాన్నే ఆలయ చైర్మన్ ఆంజనేయశర్మ, దేవదత్త శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మహామండపంలో విడతలవారీగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈవో సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

-శివ్వంపేట (ఆంధ్రజ్యోతి)

'శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశ అభివృద్ధి'

పెద్దశంకరంపేట, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని పెద్దశంకరంపేట ఎస్ఐ శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో మహిళల రక్షణ - వ్యక్తిత్వ వికాసం, సైన్స్ మూఢ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సమాజంలోని మూఢ నమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి, శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుంబిగించాలన్నారు. అనంతరం ఉప్పులేని నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసంచేసే కుట్రల వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ విఠల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన



చిన్నశంకరంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు అగస్త్య అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య, అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీకాంత్, వేంకటేశం, శుభోదయం బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

RK SRINU - 9391013613

నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.15am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

DEEPA ARTS



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.50am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.25pm
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.20pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 5.20pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.30am
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm

VISION MOVIE MAKERS THRU PARAMJYOTHI FILMS

METRO MASS BLOCK BUSTER నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.50pm
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.45pm
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 6.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm

NTR CINEMAS RELEASE

MEGA BLOCKBUSTER
RUNNING SUCCESSFULLY
4th Week



క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో కూలీ మృతి



నర్సింహులు (ఫైల్)

చేగుంట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో దినసరి కూలీ మృతి చెందారు. ఎస్సై చైతన్య కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన మెండె నర్సింహులు(36) చేగుంట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సామిల్‌లో దినసరి కూలి పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే శనివారం ఉదయం పనికి వచ్చిన అతడు యాజమాని గర్ధాస్ రామారావుతో కలిసి మిషన్ రంపం దారు పడుతుండగా ప్రమాదవశాత్తు రంపానికి కరెంట్ సరఫరా జరిగి విద్యుదాఘాతానికి గురయ్యారు. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. నర్సింహులు అప్పటికే మృతిచెందగా, రామారావు చికిత్స పొందుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా అసుపత్రికి తరలించారు. మృతుడి భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ ట్రాలీ తగిలి వృద్ధురాలు..



లక్ష్మి(ఫైల్)

చేగుంట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ట్రాక్టర్ ట్రాలీ తగిలి వృద్ధురాలు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం చేటు చేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మొట్ట లక్ష్మి(73) గ్రామంలో పక్క ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నది. అదే సమయంలో గ్రామానికి చెందిన మొట్ట జానేష్ ట్రాక్టర్‌ను రివర్స్ తీస్తుండగా లక్ష్మికి ట్రాలీ తగిలి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆమెను తూప్రాన్ ఏరియా అసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైదుయలు తెలిపారు. మృతురాలి మనుమడు చెంది రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

‘అన్నవరం’.. సాహితీ వనం

సండే స్పెషల్ Sunday Special



పోతారం(ఎస్)లోని ఇంట్లో దశరథం స్మారక స్తూపం

ఆ కుటుంబంలో రచయితలు.. చిత్రకారులు
ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే రాణింపు
సాహిత్య సుగంధం.. దశరథం సంతానం

హుస్నాబాద్‌రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామానికి చెందిన అన్నవరం దశరథం శాలివాహన కుటుంబానికి చెందిన వారు. ఆయన తండ్రి మల్లయ్యకు గ్రామంలో ఒక పెద్ద పాటరీ వర్క్‌షాప్ ఉండేది. ఇందులో కుటుంబ సభ్యులంతా పనిచేసేవారు. ఆకాలంలో మల్లయ్య మౌఖిక కథలు, శాత్రాలు చెప్పేవారు. దశరథం బీఏ బీఈడీ పూర్తి చేసిన మొదటి తరం ఆదర్శ ఉపాధ్యాయుడు. ఆయన ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తూనే చిత్రకళ రంగంపై ఆసక్తి పెంచుకున్నారు. తన అందమైన చేతి రాతతో సైన్స్ బోర్డ్స్‌ను రాసేవారు. ఆయనకు నలుగురు సంతానం. ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. 2015లో దశరథం అనారోగ్యంతో పరమపదించారు. ఆయన వారసులు పోతారం(ఎస్)లోని ఇంటి ఆవరణలో త్రిభుజాకారంలో గ్రానైట్‌తో స్తూపాన్ని నిర్మించారు. ఉద్యోగ రీత్యా కుమారులు, కూతుళ్లు కరీంనగర్, హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. కానీ ప్రతి ఏటా సెప్టెంబర్ 11న తమ తండ్రి వర్థంతికి కుటుంబంతో సహా వచ్చి ఇంటి వాకిట్లో వర్థంతిని నిర్వహిస్తారు. ఆయన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు.



అన్నవరం దశరథం

మట్టి పరిమళపు అల్లిక.. దేవేందర్ కవిత్వం

దశరథం పెద్ద కుమారుడు అన్నవరం దేవేందర్. ఆయన ఎంఏ సామాజిక శాస్త్రం చదివారు. పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగం చేసి, 2020 అక్టోబరులో ఉద్యోగ విరమణ చేశారు. మూడు దశాబ్దాలకుపైగా ఉద్యోగం చేస్తూ రచనా రంగంలోనూ కొనసాగారు. కవి, రచయిత కాలమిస్ట్‌గా ఇరవై అయిదేళ్లుగా నిరంతరం కవిత్వం రాస్తున్నారు. ప్రధానంగా తెలంగాణ పల్లె మట్టి భాషలో కవిత్వం అల్లుతారు. తెలంగాణ భాషకు సాహిత్య గౌరవం తెచ్చిన వారిలో అన్నవరం దేవేందర్ ముందుంటారు. 2001లో ‘తొవ్వ’తో ఆయన కవిత్వ ప్రయాణం మొదలుపెట్టగా ఇప్పటికీ 17 పుస్తకాలను వెలువరించారు. ఇందులో 12 కవితా సంపుటాలు, రెండు ఆంగ్ల అనువాద కవిత్వం, మూడు వ్యాస సంకలనాలు ఉన్నాయి. 2020లో ఉద్యోగ విరమణ అనంతరం 2022లో అన్నవరం దేవేందర్ కవిత్వం 1988-2022 సమగ్ర కవిత్వా సంపుటి, 2023లో ‘సంచారం’ యాత్ర సాహిత్య వ్యాసాలు వెలువరించారు. ఇటీవలనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మేర మల్లేశం స్వీయ చరిత్ర పాటల పుస్తకానికి పరిశోధక సంపాదకుడిగా వ్యవహరించారు. దేవేందర్ కాకతీయ విశ్వవిద్యాలయంలో కవిత్వంపై ఎంఫిల్ పూర్తిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఆయన రచించిన మంకమ్మతోట లేబర్ అడ్డా అనే కవిత కాకతీయ విశ్వవిద్యాలయం బీఏ స్పెషల్ తెలుగు విద్యార్థులకు పాఠ్యమైంది. ఎన్నో పుస్తకాలకు సంపాదకులుగా వ్యవహరించారు. అన్నవరం కవిత్వం పొక్కిలి వాకిళ్ల పులకరింతకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సాహిత్య పురస్కారం లభించింది. ఊరిదస్తూరి పుస్తకానికి తెలంగాణ సారస్వత పరిషత్ సాహిత్య పురస్కారం ప్రకటించారు. గవాయి కవితా సంపుటికి సాహితీ గౌతమి, సినారె పురస్కారం వరించింది. రంగినేని ఎల్లమ్మ, అలిశెట్టి ప్రభాకర్, మారసం రుద్రరవి, ఉమ్మిడిశెట్టి ప్రతిభా, వానమామలై, జగన్నాథాచార్య పురస్కారాలతో పాటు మరెన్నో అందుకున్నారు. 1985లో జీవగడ్డ పత్రికతో మొదలైన దేవేందర్ జర్నలిజం ప్రస్థానం ‘ఆంధ్రజ్యోతి’తో పాటు వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. ఇప్పటికీ కవిత్వంతో పాటు పలు పత్రికల్లో కాలమ్స్ రాస్తున్నారు. ఈయన రాసిన ‘ఊరి దస్తూరి’ కాలం చాల విశిష్టమైంది. ఇది తెలంగాణ సాంస్కృతిక చిత్రీకరణ పుస్తకంగా వెలువడింది. ఇప్పటికి దేవేందర్ పలు దిన పత్రికలకు సాహిత్యం, పత్రికా రచనలు కొనసాగిస్తున్నారు. అంతరంగం, సోపతి, ఊరి సామెతలు, ఆదివారం అనుబంధంకు కాలం రాస్తున్నారు.



అన్నవరం దేవేందర్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి, కవి, రచయిత, కాలమిస్ట్

నుడికారపు కమ్మదనం.. సుజాత కవిత్వం



నాంపల్లి సుజాత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, కవి, రచయిత

దశరథం సంతానంలో పెద్దకూతురు సుజాత. వారి ఇంట్లోని సాహితీ వాతావరణం సుజాతను కూడా రచయితను చేసింది. తండ్రి ప్రోత్సాహంతో.. అన్న సాహిత్య రచనలను ఆకళింపు చేసుకున్నారు. వివాహనంతరం ఉన్నత చదువులు చదువుకుని ప్రభుత్వ ఉపాధ్యాయురాలయ్యారు. బహుజన మహిళా చైతన్యానికి అవకాశమే లేని సమాజంలో స్వయంసిద్ధిగా ఎదిగిన కవయిత్రి సుజాత. తెలంగాణ పలుకుబడి నుడికారాలతో పల్లెటూరి భాషా సౌందర్యంతో రచనలు మొదలుపెట్టి.. బాధిత జీవితాల చిత్రమాలికలను కళ్లకు కట్టిన సజీవ సాక్ష్యంలా కవిత్వం రాస్తున్నారు. ఆమె రచనల్లో ప్రతీ అంశంలో ఆర్ద్రత, బాధ్యత సమపాళ్లలో స్ఫటిక సాదృశ్యంగా కదలాడుతుంటాయి. ఇంతవరకు నెమలీకలు, మట్టి నా ఆలాపన, మట్టి నానీలు, జొన్నకంకి, హోంమేకర్ కవితా సంపుటాలను వెలువరిచారు. ఆరో పుస్తకంగా సాహిత్య వ్యాసాలు, కుదురు ముద్రణ దశలో ఉన్నాయి.

కవర్‌పేజీ బొమ్మలకు కేరాఫ్ శ్రీనివాస్

దశరథం చిన్న కుమారుడు అన్నవరం శ్రీనివాస్ తన తాత మల్లయ్య పాటరీ వర్క్‌షాప్‌లో పనిచేసేటప్పుడు కుండలు, పాత్రలు, జాడీలు తయారీని పరిశీలిస్తూ ఉండేవారు. చెరువు మట్టిని తీసుకొచ్చి చక్రం తిప్పి ఒక ఆకారం చేయడం ఆయనను బాల్యంలోనే ఆలోచింపచేసింది. చదువుతో పాటుగా తండ్రి గీచిన చిత్రాలు, చేతిరాతలను చూసి ఆసక్తి పెంపొందించుకున్నాడు. పాఠశాల స్థాయిలోనే సబ్బు బిల్లలపై చిత్రాలను చెక్కేవారు. శ్రీనివాస్ ప్రభుత్వ జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. రెండున్నర దశాబ్ధాలుగా చిత్రకళా రంగంలో ప్రఖ్యాతి పొందారు. 2004లో ఆయన సుమారు 100 క్యారెక్టర్లతో ఒక పెయింటింగ్ వేశారు. ఒక గ్రామంలో ‘పెళ్లి ఊరేగింపు’లో అన్ని వర్గాలకు చెందిన వారు పాల్గొనడం అనే అంశానికి దృశ్యరూపం ఇచ్చారు. కెఫే డే ఆర్ట్ షో, న్యూఢిల్లీలో విజువల్ ఆర్ట్ గ్యాలరీ, సాలార్జంగ్ మ్యూజియం, ఫలక్‌నుమా ప్యాలెస్, తారామతి బారాదరిలో శ్రీనివాస్ చిత్రాలు ప్రదర్శించపడ్డాయి. ఆర్ట్ ఎట్ తెలంగాణ సంస్థ వివిధ సందర్భాల్లో నిర్వహించిన వర్క్‌షాపుల్లోనూ ప్రదర్శింపబడ్డాయి. ఆన్‌లైన్ ఆర్ట్ గ్యాలరీ ప్రదర్శనలోనూ శ్రీనివాస్ చిత్రాలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన వేసిన ఎన్నో కార్టూన్లు పలు పత్రికల్లో అచ్చు అయ్యాయి. కవులు, రచయితలకు చెందిన దాదాపు 500పైచిలుకు పుస్తకాలకు కవర్ పేజీ బొమ్మలు గీశారు. శ్రీనివాస్‌కు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి చిత్రలేఖన విభాగంలో ప్రతిష్ఠాత్మకమైన ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఇదే కాకుండా పీటిరెడ్డి ఆర్ట్ అవార్డు, రైటర్స్ కార్నర్ ఇంటర్నేషనల్ అవార్డు, బీఎస్ రాములు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు వరించాయి.



అన్నవరం శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కార్టూనిస్ట్

కథా రచయిత్రి రాజేశ్వరి దేవేందర్



రాజేశ్వరి దేవేందర్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, కథా రచయిత్రి

అన్నవరం దశరథం కుటుంబంలో పెద్దకోడలు ఎదునూరి రాజేశ్వరి.. దేవేందర్ సతీమణి. రాజేశ్వరి వివాహం అయిన తర్వాత ఉన్నత చదువులు చదువుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా స్థిరపడ్డారు. ఇంట్లోని సాహిత్య వాతావరణంతో కథా రచయిత్రిగా మారారు. ఇప్పటికీ ఆమె 12 కథలు పత్రికల్లో అచ్చయ్యాయి. త్వరలో పుస్తకం వెలువడబోతోంది. ఆమె రచనలు రాష్ట్రస్థాయిలో వెలువడుతున్న కథా సంకలనాల్లో చోటు దక్కించుకుంది.



క్లినిక్‌ను సీజ్‌చేస్తున్న వైద్యాధికారులు

ప్రజల ప్రాణాలతో చెలగాటం తగదు

● జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్

మిరుదొడ్డి, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): ఎవరైనా సరే ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ప్రోగ్రాం అధికారి ఆనంద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రేవతి హెచ్చరించారు. శనివారం మిరుదొడ్డిలోని క్లినిక్‌లు, డయాగ్నొస్టిక్ సెంటర్‌ను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు అనుమతిలేకుండా డయాగ్నొస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అనంతరం మిరుదొడ్డిలో మల్లికార్జున క్లినిక్‌తోపాటు ల్యాబ్‌ను సీజ్‌చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సమీనా, రమేష్, సత్యానారాయణ తదితరులున్నారు.

మాలలంతా ఏకమై కుట్రలను తిప్పికొట్టాలి

● జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



అక్బర్‌పేటకు చేరుకున్న మాలల మహాపాదయాత్ర

దుబ్బాక/మిరుదొడ్డి, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): మాలలపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడానికి మాలలంతా ఏకం కావాలని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పేర్కొన్నారు. గత నెల 25న భద్రాచలంలో చేపట్టిన మాలల మహాపాదయాత్ర శనివారం దుబ్బాక మండలం లచ్చపేట, చౌదర్‌పల్లి, అక్బర్‌పేట మండలానికి చేరుకుంది. స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఎస్సీలను విడదీసి రాజకీయంగా అణగదొక్కాలనే కుట్రలో భాగంగా ఎస్సీ వర్గీకరణను చేపట్టిందన్నారు. దేశంలో బహుజనుల రాజ్యం వస్తుందనే భయంతో కేంద్రం నీచమైన కుట్రలకు పాల్పడుతుందన్నారు. డిసెంబరు 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల మహాసంగ్రామ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్రప్రధానకార్యదర్శి వెన్నరాజు, సత్యనారాయణ, అంజయ్య, ర్యాకం శ్రీరాములు, భీమసేనా, పురుశోత్తం, రాజేశం, దేవయ్య, యాదగిరి, జడిపల్లి రవి, సురేష్, కిషన్, యాదగిరి, సుమన్ తదితరులున్నారు.

అట్టహాసంగా గ్రామోత్సవ క్రీడలు



క్రీడలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో ఖాసీంబేగ్

సంగారెడ్డి అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో 16వ గ్రామోత్సవ క్రీడలు శనివారం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుంచి 25 వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. ముఖ్యఅతిథిగా యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ హాజరై ప్రసగించారు. క్రీడల్లో రాణించే వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం డీవైఎస్‌వో ఖాసీంబేగ్ సమక్షంలో వాల్‌బాల్ క్రీడలను ప్రారంభించారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి ఆ తర్వాత దక్షిణ భారతదేశ రాష్ట్రాల పోటీల్లో తలపడుతారని ఈశా ఫౌండేషన్ నిర్వాహకురాలు వసుధ తెలిపారు. విజేతలకు నగదు బహుమతి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ మచ్చేందర్, తులసీదాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

● చిన్నశంకరంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం గ్రామోత్సవ క్రీడలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడల కోఆర్డినేటర్ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన క్రీడాపోటీల్లో ఆయా మండలాలకు చెందిన మహిళలు తలపడ్డారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ వాణి, ఆయా గ్రామాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆదర్శ పాటశాలలో క్రీడాపోటీల్లో పాల్గొన్న మహిళలు



ఫైనాన్స్‌వారి వేధింపులు

● బైక్‌కు నిప్పంటించిన యువకుడు

శివ్వంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ఫైనాన్స్‌లో తీసుకున్న ద్విచక్ర వాహనం ఈఎంఐ కోసం ఫైనాన్స్ ప్రతినిధులు ఇంటికి రావడంతో మనోవేదనకు గురైన యువకుడు తన బైక్‌కు నిప్పంటించి దగ్ధం చేసిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేటలో శనివారం జరిగింది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన ఓ యువకుడు ప్రైవేట్ ఫైనాన్స్‌లో ఈఎంఐ పద్ధతిలో బైక్ కొనుగోలు చేశాడు. ఈఎంఐలు మొత్తం చెల్లించగా, ఇంకా ఐదు నుంచి ఆరు వేల బకాయి ఉంది. ఈ బకాయి కోసం ఫైనాన్స్ ప్రతినిధులు శనివారం ఇంటికి రాగా, మనోవేదనకు గురైన యువకుడు వారి ముందే బైక్‌కు నిప్పంటించడంతో అది పూర్తిగా కాలిపోయింది. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా, ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

కళాజాతను అడ్డుకున్న రైతులు

● ప్రభుత్వం ఏం చేసిందంటూ మండిపాటు



కళాజాత కళాకారులను అడ్డుకుంటున్న రైతులు

సంగారెడ్డి టౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కళాజాతను శనివారం రైతులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుండటంతో ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రచార ప్రదర్శన కళాకారులు శనివారం పుల్కల్‌కు వచ్చారు. శనివారం మార్కెట్ ఉండటంతో కళాకారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై పాటలు పాడుతున్నారు. ఈ క్రమంలో పలువురు మహిళలు, రైతులు కళాకారుల వద్దకు చేరుకుని వారిని అడ్డుకున్నారు. రుణమాఫీ సక్రమంగా అమలు చేయకపోయిన చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారంటూ, ఎంత మందికి రుణమాఫీ జరిగిందో చెప్పాలంటూ స్థానిక రైతులు కళాకారులను నిలదీశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని రెండు, మూడు పథకాలు తప్పా ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, ప్రజలను నమ్మించి మోసం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు లేదు, రుణమాఫీ సక్రమంగా చేయకపోయినప్పటికీ గొప్పగా ప్రచారం చేసుకోవడమేమిటంటూ నిలదీశారు. ఏం చేశామని గ్రామాలకు వస్తున్నారంటూ ప్రచార కళాకారులను అడ్డుకుని అక్కడి నుండి పంపించి వేశారు. ఏం ఓరగబెట్టారని ప్రభుత్వం ఉత్సవాలు జరుపుకుంటుందో తెలపాలంటూ కళాకారులపై మండిపడగా, చేసేదిలేక కళాకారులు వెనుదిరిగారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక విద్యా శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రాతినిధ్యం వహిస్తున్న అందోలు అసెంబ్లీ నియోజకవర్గంలో రైతులు నిరసన వ్యక్తం చేయడం చర్చనీయాంశమయింది.

హైకోర్టు జడ్జి ఇంటికి కలెక్టర్

బెజ్జంకి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : హైకోర్టు జడ్జి నచ్చరాజు శ్రవణ్ కుమార్ స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ గ్రామంలో సందడి నెలకొంది. ఆయన ప్రథమ కుమార్తె మధురిమ వివాహం గత నెల 27న హైదరాబాదులో జరగగా, శనివారం తన నివాసంలో గ్రామస్థులకు విందు ఏర్పాటు చేశారు. కలెక్టర్ మనుచౌదరి, జిల్లా జడ్జి సాయి రమాదేవి, డీపీఓ దేవకీదేవి, హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్ హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. కలెక్టర్, జిల్లా జడ్జిలకు హైకోర్టు జడ్జి దంపతులు శ్రవణ్ కుమార్, కవిత మెమొంటోను అందజేశారు.



జిల్లా కలెక్టర్‌కు మెమొంటోను అందజేస్తున్న హైకోర్టు జడ్జి దంపతులు

ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ కల్చరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌కుమార్ తెలిపారు. ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 10, అసిస్టెంట్ ప్రొఫెసర్ 30, సీనియర్ రెసిడెంట్ 19, ట్యూటర్ 3 పోస్టులు ఉన్నట్లు తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు సోమవారం, మంగళవారం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం వాకింగ్ ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ప్రారంభం

మాసాయిపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన మాసాయిపేటలో శనివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఇందులో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శోభన్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంఈవో లీలావతి, పీఈటీ శ్యాం సుందర్‌శర్మ, వ్యాయామ ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

JOBS

★ డిసెంబర్ రెండవ వారంలో అమెరికా వెళుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40-50 సం. వయస్సు గల ఆడ మనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించగలరు. ఫోన్ : 81217 42155 AJH-99096

PROPERTY FOR SALE

★ 240 Square yards in Teachers Colony, Near Collectorate Complex, Behind FCI. Phone : 9885268067 AJH-31982

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

నేడు ఎన్‌ఎంఎంఎస్ రాత పరీక్ష

సంగారెడ్డి అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) ప్రవేశ పరీక్ష ఈ నెల 24న జరగనున్నది. 8వ తరగతి విద్యార్థులు రాసే ఈ పరీక్షకు జిల్లాలోని ఎనిమిది కేంద్రాలను ఎంపిక చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్ష జరగనున్నది. 1150 మంది పరీక్షకు హాజరుకానున్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

హవేళిఘణపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నియోజక వర్గంలోని ప్రజలందరికీ అండగా ఉంటానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తెలిపారు. శనివారం హవేళిఘణపూర్ మండలంలోని లింగ్సాన్‌పల్లి తండా, జక్కన్నపేట, వాడి గ్రామాల్లో వివిధ కారణాలతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. వాడిలో అగ్ని ప్రమాదంలో చనిపోయిన చిన్నారి సాయివర్ధన్ కుటుంబానికి రూ. లక్ష సాయం అందించారు

ఓటరు స్పెషల్ డ్రైవ్ పరిశీలన

రామాయంపేట/వెల్దుర్తి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రామాయంపేటలో ఏర్పాటుచేసిన ఓటరు స్పెషల్ డ్రైవ్‌ను మెదక్ ఆర్డీవో రమాదేవి శనివారం పరిశీలించారు. ఇక్కడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటర్ నమోదు ప్రక్రియపై రెండు రోజులపాటు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశారు. వెల్దుర్తి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని ఆర్ఐ జయభారత్‌రెడ్డితో కలిసి తహసీల్దార్ కృష్ణ పరిశీలించారు. అదేవిధంగా రేగోడుల మండలంలోని పోలింగ్ బూత్‌లలో ఓటర్ నమోదు ప్రక్రియను తహసీల్దార్ నరేష్ పరిశీలించారు.

27న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

నారాయణఖేడ్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 27న సాయంత్రం 4 గంటలకు ఖేడ్‌నుంచి అరుణాచలం గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీబస్సు బయలు దేరుతుందని ఖేడ్‌ఆర్టీసీ డీఎం మల్లేశయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అరుణాచలం గిరి ప్రదక్షణతో పాటు వేలూరు గోల్డెన్ టెంపుల్, కాణిపాకం సిద్ధివినాయక గణపతి, అలంపూర్‌జోగులాంబ తల్లి శక్తి పీఠం దర్శించుకోవచ్చన్నారు. దర్శించుకోవాలనుకునే భక్తులు 9441071134, 9959223170, 9676667703 నెంబర్లలో సంప్రదించి బుకింగ్ చేసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీని తనిఖీ చేసిన జిల్లా అధికారి

జోగిపేట,నవంబరు23(ఆంధ్రజ్యోతి): అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమాధికారి లలిత కుమారి తనిఖీ చేశారు. శనివారం ఆమె, అందోలు పట్టణంలోని 2వ, 3వ కేంద్రాలు, జోగిపేట పసట్టణంలోని 11వ, 16వ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అక్కడి చిన్నారుల హాజరు పట్టీని, పలు రిజిష్టర్లను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడి, వారు చేస్తున్న ప్రీస్కూల్ యాక్టివిటీస్‌ని పరిశీలించారు. అనంతరం, ఆయా కేంద్రాల్లోని వంట సామాగ్రి, కిరాణం సామాగ్రి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈమె వెంట స్థానిక సీడీపీఓ ప్రియాంక, ఇంచార్జి సూపర్‌వైజర్ రాజేశ్వరి, ఆయా కేంద్రాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

గుండ్లపల్లి అంగన్‌వాడీలో ...

శివ్వంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యాబోధన అందిస్తామని ఐసీడీఎస్ సూపర్వైజర్ సంతోష తెలిపారు. శనివారం మండలంలోని గుండ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి ఈసీసీఈ (ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్)డే లో పాల్గొన్నారు.

PUBLIC NOTICE

All the public are hereby informed that my client Goudicherla Suvarna (Suvarna bai)W/o G Vijay kumar Aged 54 yrs Occ- House wife R/o H.no 4-8-69/4/3/2, Manjeera nagar Sangareddy District has purchased the open plot admeasuring 100 sq yrds situated at Kalvakuntla village survey no 209/1/E through a registered sale deed no 3220/2000 dated 01/07/2000 and that my client lost the original registered link document 1849/1988 dated 28/03/1988 (Which was executed from B Pratap in favor of shankaraiah), which she lost while travelling from Manjeera nagar to SBI bank court branch Sangareddy and she searched here and there but in vain hence she filed a complaint before Sangareddy PS through Mee seva which a acknowledgement no 152022112418142942O1 dated 22/11/2024. Hence the finder may hand over the same to my client ,or if any one has any claims or objections may contact the undersigned within 15 days with support of documents, thereafter no claim or objections shall be entertained and treated as not valid and my client will deal with the property on the basis of its certified copy in alienating or creating charge over the property.

Sd/- Tajuddin, Advocate
Plot No.61/A, Vemireddy Enclave, Road No.12, Banjarahills, Hyderabad-500034-TS.
Cell:8686041041

PUBLIC NOTICE

Members of the public are hereby put on notice that my Client Namely **Smt. V.Srilatha** is negotiating with Smt. PARYADA SATHYAVATHI to purchase land admeasuring Ac. 0.3 Guntas in **Sy.No. 496/A, agriculture land** situated at Patighanpur Village, Patancheru Mandal, Sangareddy District (morefully described in Schedule below). The said Property comes within the jurisdiction of the at Patighanpur Village, Patancheru Mandal, Sangareddy District.

Any person or persons having any claim, right, title, estate or interest in respect of Schedule Property or any part thereof by way of sale, transfer, exchange, assignment, mortgage, charge, gift, trust, covenant, inheritance, claim, possession, lease, sub-lease, license, lien, share, tenancy, sub-tenancy, maintenance, possession, devise, bequest, encumbrance by operation of law or otherwise, howsoever, is hereby requested to inform their claim in the schedule land or objections to the proposed transaction of sale in writing along with notarially/certified true copies of documentary proof to the undersigned within 7 (Seven) days from the date of publication hereof, otherwise the proposed purchase of the Schedule Property shall be completed, treating that there are no such claims or objections and such claims or objections which are not supported by notarized/certified documents are not bonafide and/or waived, to all intents and purpose.

SCHEDULE OF PROPERTY
(Extent Proposed to be purchased)

All that dry agricultural land, admeasuring Ac. 0-3 Guntas in Survey No: 496/A, situated at Patighanpur Village, Patancheru Mandal, Sangareddy District having patta passbook vide No. T09180152259 with Khata Number 61256 within the limits of local body and bounded as follows: North By: Agricultural Land belongs to P Jaipal, South By: Agricultural Land belongs to P Kistaiah, East By: Agricultural Land belongs to P Ashok, West By: Road.

K.SRINIVASA RAO, Advocate
Off: Plot No. 332-B, Phase-III, Road No. 82, Jubilee Hills, Hyderabad-500 096, Counsel for the Plaintiff.

సర్కారు బడిలో కనీస సౌకర్యాలేవీ?

- కంగ్టి మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల దుస్థితి
- రెండు పాఠశాలల్లో కలిపి సుమారు 650 మంది విద్యార్థినీ విద్యార్థులు
- కనీసం ఒక్క మరుగు దొడ్డి కూడా లేదు
- 'మన ఊరు- మన బడి' నిధులతో నిర్మించినా అర్ధాంతరంగా ఆగిన వైనం
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు తప్పని ఇక్కట్లు




కంగ్టి పాఠశాలలో మరుగుదొడ్ల దుస్థితి , అంసపూర్తిగా వదిలేసిన మరుగుదొడ్ల పనులు

కంగ్టి, నవంబరు 23: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతున్నప్పటికీ చాలావరకు పాఠశాలల్లో విద్యార్థులు కనీసం వసతులకు నోచుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు మండలకేంద్రంలోని రెండు సర్కారు బడులను నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

కనిపించని మరుగుదొడ్లు

కంగ్టి మండలకేంద్రంలోని ప్రాథమిక, ఉన్నతపాఠశాలలను ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు రెండు ఒకేప్రాంగణంలో కొనసాగుతుండగా ప్రాథమిక పాఠశాలలో 150 మంది, ఉన్నత పాఠశాలలో 502 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. అయితే రెండు పాఠశాలలకు కలిపి ఒక్క మరుగుదొడ్డి కూడా లేకపోవడం గమనార్హం. మరుగుదొడ్ల నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. కోట్లాది నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆశయం మాత్రం నెరవేరడం లేదని చెప్పేందుకు మండల కేంద్రంలోని ఈ సర్కారు ప్రభుత్వ బడులే నిదర్శనం. ఈ రెండు బడుల్లో కలిపి మొత్తం 650 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉండగా కనీసం ఒక్క మరుగుదొడ్డి కూడా లేకపోవడంపై పలువురు మండిపడుతున్నారు.

నీరుగారుతున్న ఆశయం

కంగ్టి మండల కేంద్రంలోని పాఠశాలల్లో మరుగుదొడ్లు లేక విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఇక గ్రామాలు, గిరిజన తండాల్లోని పాఠశాలల్లో పరిస్థితుల గురించి వేరే చెప్పనక్కర్లేదు. పాఠశాలల్లో వివిధ పథకాల ద్వారా తరచూ మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరవుతున్నా పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నిర్మించి అసంపూర్తిగానే వదిలేస్తున్నారు. ఫలితంగాప్రభుత్వ ఆశయం నీరుగారుతుంది. కంగ్టిలో మన ఊరు - మన బడి కింద నిర్మించిన మరుగుదొడ్లు సైతం అసంపూర్తిగానే వదిలేశారు. ముఖ్యంగా విద్యార్థినులు బహిర్భూమికి వెళ్లాలంటే అవస్థలుపడుతున్నారు.

ఒక్క మరుగుదొడ్డి కూడా లేదు



ఉన్నత పాఠశాలలో 331 మంది బాలురు 171 మంది బాలికలము చదువుకుంటున్నాం. కనీసం బాలికల కోసం ఒక్క మరుగుదొడ్డి లేకపోవడం తీవ్ర ఇబ్బందిగా ఉంది. దీంతో విద్యార్థినులు చాలా అవస్థలు పడాల్సి వస్తుంది. ప్రభుత్వం వెంటనే మరుగుదొడ్లు నిర్మించేలా చూడాలి.

- శ్రీజ పాటిల్, విద్యార్థిని

వెంటనే నిర్మించాలి



ఒకే ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలుపుకొని దాదాపు 7 వందల మంది విద్యార్థులు ఉన్నా ఒక్క మరుగుదొడ్డి కూడా లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉంది. ఆడపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే మరుగుదొడ్ల నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- వెంకట్‌రెడ్డి, హెచ్ఎం.ఉన్నత పాఠశాల, కంగ్టి

జూనియర్ కాలేజీ మైదానంలో ఓపెన్‌జిమ్



నర్సాపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): యువకులు, విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలు, చక్కటి ఆరోగ్యాన్ని కల్గి ఉండడం ఎంతో అవసరం. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రైవేట్ జిమ్‌లకు వెళ్లాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. దీంతో నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ అశోక్‌గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని కాలేజీ మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. నర్సాపూర్ పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానంలో మున్సిపల్ ఛైర్మన్ అశోక్‌గౌడ్ తన సొంత ఖర్చుతో సుమారు రూ.3 లక్షలు వెచ్చించి ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయించారు. ఈ మైదానంలో స్థానికులు నిత్యం ఉదయం, సాయంత్రం వాకింగ్ కూడా చేస్తుండటమే కాకుండా యువకులు, విద్యార్థులు క్రికెట్ ఆడుతుంటారు. వీరితో పాటు ఈ మైదానం సమీపంలోనే జూనియర్ కాలేజీ, హైస్కూల్, వసతిగృహాల విద్యార్థులు కూడా ఉంటారు. వీరందరికి సమయం దొరికినప్పుడల్లా ఓపెన్‌జిమ్ పరికరాలతో ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం కల్పించినట్టయ్యింది.

కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎంఈవో

పుల్‌కల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన పుల్కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల (కేజీబీవీ) పాఠశాలను ఎంఈవో శంకర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలును పరిశీలించి, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజన వివరాల గురించి కేజీబీవీ ప్రత్యేకాధికారి ఇందిరను అడిగి తెలుసుకున్నారు.

మనూరులో ముగిసిన దర్గా ఉర్సు

మనూరు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన మనూరులో ఈ నెల 21న ప్రారంభమైన హజ్రత్‌సయ్యద్ షాదుల్లా హుస్సేని దర్గా ఉర్సు శనివారం ముగిశాయి. మనూరుతోపాటు పరిసర ప్రాంతాల గ్రామాలకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. ముగింపు రోజు సందర్భంగా శనివారం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

తూప్రాన్ డివిజన్‌లో 519 పట్టభద్రులు, 98 ఉపాధ్యాయ ఓటర్ల తిరస్కరణ

తూప్రాన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 519 పట్టభద్రుల, 98 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల దరఖాస్తులను తిరస్కరించినట్లు తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. తూప్రాన్ డివిజన్‌లో పట్టభద్రులు 3012 మంది దరఖాస్తు చేసుకోగా, 2493 దరఖాస్తులు స్వీకరించినట్లు వివరించారు. ఉపాధాయులు 306 దరఖాస్తు చేసుకోగా, 208 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాను తహసీల్దారు కార్యాలయాల వద్ద పరిశీలన చేసుకోవచ్చని, ఆన్‌లైన్‌లో సైతం జాబితా పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు, తప్పులు, పేర్లు తీసివేయడం, పేర్లను చేర్చడానికి శనివారం నుంచి డిసెంబరు 9 వరకు నిర్ణీత అధికారి వద్ద అర్జి దాఖలు చేసుకోవచ్చని సూచించారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

● పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరికృష్ణ

అల్లాదుర్గం, నవంబరు 23.(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజరు హరికృష్ణ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, మిల్లర్లకు, అధికారులకు ఆదేశించారు. శనివారం మండలంలోని సీతాగనర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు ఎలాంటి కొర్రీలు పెట్టవద్దని మిల్లర్లకు సూచించామన్నారు.వెంట స్థానిక ఆర్ఐ. శరణప్ప, రైతులు ఉన్నారు,

ఉనికి కాపాడుకోవడానికే బీఆర్ఎస్ విమర్శలు



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి

శివ్వంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): అధికారం కోల్పోయిన అక్కసుతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లబోస్తూ విమర్శించడం అలవాటుగా మారిందని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం పీఏసీఎస్ కార్యాలయంలో వరి విత్తనాల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలు నమ్మవద్దని రైతులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట మేరకు సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున రైతుల ఖాతాలో బోనస్ వేశారని, రైతుల పక్షాన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాజకీయ లబ్ది కోసం ఇతరులపై బురదచల్లడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సీఈవో మధు యాదవ్, డైరెక్టర్ అంజిరెడ్డి, బలవంత్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ ప్రచారాలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు



సంగారెడ్డిలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

సంగారెడ్డి అర్బన్/పెద్దశంకరంపేట/రామాయంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్‌డీఏ కూటమి మరోసారి విజయం సాధించడం పట్ల బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సంగారెడ్డి చౌరస్తాలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని 'మహారాష్ట్ర' ప్రజలు నమ్మలేదన్నారు. మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారనడానికి ఎన్నికల ఫలితాల్లో నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతరావుకులకర్ణి, రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి విజయ్, జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దశంకరంపేటలో బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో, రామాయంపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

అన్నారంలో ట్రైనీ అధికారుల పర్యటన



గుమ్మడిదల, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారం గ్రామపంచాయతీని శనివారం ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ బృందం సందర్శించింది. ఈ మేరకు ఆకాంక్ష తంగడేల్ ఐపీఎస్ మహారాష్ట్ర, అతిధిజూ ఐఏఎస్ జార్ఖండ్, ఆశీష్ కుమార్ ఐపీఎస్ హర్యానా, రమేష్ కుమార్ ఐఎఫ్‌వోఎస్ రాజస్థాన్, దెబదూట్ సహో ఐఐఎస్ వెస్ట్‌బెంగాల్ ట్రైనీ అధికారులు అన్నారం గ్రామపంచాయతీని సందర్శించి పరిపాలన విధానాన్ని, ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను స్థానిక అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం వారిని ఎంపీడీవో రమాదేవి, ఈవో సంగీత ఘనంగా సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



కల్హేర్: నిజాంపేట మండలంలోని బల్కంచెల్క తండాలో సామూహిక కుంకుమార్చనలో మహిళలు

కల్హేర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి):విశ్వపాలిని జ్వాలాముఖి భవానీమాతా, సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయాల వార్షికోత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగవైభవంగా నిర్వహించగా, శనివారం శివపార్వతుల కల్యాణం, సామూహిక కుంకుమార్చనతో ఉత్సవాలు ముగిశాయి. సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల పరిధిలోని బల్కంచెల్క తండాలో ఉన్న భవానీమాతా, సంత్ సేవాలాల్ ఆలయాల 12వ వార్షికోత్సవాల సందర్భంగా శనివారం శివపార్వతుల కల్యాణం, సామూహిక కుంకుమార్చన, నీటి కలశాలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఆలయాల ధర్మకర్త, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ మూడ్ కిషన్‌సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, ఆలిండియా సాధు సంతుల సంఘం తెలంగాణా ప్రతినిధి సంగ్రామ్ మహరాజ్ పాల్గొన్నారు.

● ఝరాసంగం, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, కుటుంబసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

● రేగోడు నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కాలభైరవ జయంతిని పురస్కరించుకొని రేగోడు కాలభైరవ విగ్రహం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్వాములు, అయ్యప్ప స్వాములు పూజల్లో పాల్గొన్నారు.

● చిన్నశంకరంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప స్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన న్యాయవాది కొలుకూరి జనార్దన్‌రెడ్డి అధ్వర్యంలో మహాపడిపూజ, మహాభిక్ష, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీశారద, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయాకులు అయ్యప్ప స్వాములు హాజరయ్యారు.

● రామాయంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప ఆలయంలో శనివారం నిత్యాన్నదానం ప్రారంభించారు. గురుస్వామి జితేందర్‌గౌడ్‌తో పాటు 50 మందికి పైగా అయ్యప్ప మాల ధరించారు. ఈ సందర్భంగా స్వాములు, భక్తులతో పాటు ప్రతీ ఒక్కరికీ నేటి నుంచి 41 రోజులపాటు ఇక్కడ అన్నప్రసాద వితరణ ఉంటుంది.



చిన్నశంకరంపేట అయ్యప్పస్వామివారికి ప్రత్యేకపూజలు

● శివ్వంపేట, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీ గణాధిపతి సహిత పార్వతీ సోమేశ్వర ఆలయంలో అదివారం ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆలయ పూజారి శాస్త్రుల రాజశేఖర్ శర్మ శనివారం తెలిపారు.

● మెదక్ అర్బన్, నవంబరు23(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరాలయంలో డిసెంబర్ 16 నుంచి ప్రారంభం కానున్న ధనుర్మాసోత్సవాల ఆహ్వాన పత్రికలను శనివారం ఆలయ కమిటీ వ్యవస్థాప అధ్యక్షులు కంచి మధుసూదన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. నెల రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాలు వచ్చే నెల జనవరి 14తో ముగుస్తాయన్నారు.

సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే అందోళన చెందొద్దు

● మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి

మెదక్ అర్బన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, చోరీకి గురైనా ఆందోళన చెందవద్దని, సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా తిరిగి పొందే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సీఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)పై నిర్వహించిన శిక్షణలో ఎస్పీ మాట్లాడుతూ.. ఒక్కోసారి ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగలించినా.. ఈ సమస్యను అధిగమించేందుకు సీఈఐఆర్ వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ అప్లికేషన్ ద్వారా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న, చోరీకి గురైన ఎన్నో సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్పీ వెల్లడించారు. కార్యక్రమంలో డీసీఆర్‌బీ సీఐ మధుసూదన్‌గౌడ్, ఐటీ కోర్ టీం సభ్యులు విజయ్, సయాద్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం-ఫేజ్1లో కార్డన్ సెర్చ్



వాహన యజమానులతో మాట్లాడుతున్న ఏసీపీ నర్సింహారెడ్డి

రామచంద్రాపురం, నవంబరు 23: రామచంద్రాపురం పరిధిలో కొల్లూరు డబుల్ బెడ్‌రూం ఫేజ్-1లో శనివారం రాత్రి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో మియాపూర్ ఏసీపీ నర్సింహరావు ఆధ్వర్యంలో కొల్లూరు, రామచంద్రాపురం, చందానగర్ సీఐలు రవీందర్, జగన్నాథ్, పాలవెల్లి, రవికుమార్‌లతో పాటు పది మంది ఎస్ఐలు, 50 మంది పీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి పత్రాలు లేని 10 బైక్‌లను పోలీసులు సీజ్ చేశారు.

నిర్భయంగా పరీక్షలు రాయండి

అల్లాదుర్గం,నవంబరు 23.(ఆంధ్రజ్యోతి): రానున్న వార్షిక పరీక్షల్లో నిర్భయంగా పరీక్షలు రాసి మెరుగైన ఫలితాలు సాధించాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ (వరంగల్) సత్యనారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం మండలంలోని ముస్లాపూర్, అల్లాదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ప్రత్యేక తరగతులపై విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు, వార్షిక పరిక్షల్లో వంద శాతం చక్కటి గ్రేడింగ్‌తో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. వెంట మండల విద్యాధికారి ధనుంజయగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా బీవీఆర్ఐటీలో ఫ్రెషర్స్ డే



ఫ్రెషర్స్ డేలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

నర్సాపూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ ఐటీ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థులు శనివారం ఎంతో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సంగీత ప్రదర్శన అందరినీ కట్టిపడేసింది. సంప్రదాయ, క్లాసికల్, పాశ్చాత్య వస్త్రధారణతో ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె, హెడ్ మృణాళిని పాల్గొన్నారు.


ముగిసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన



రాష్ట్ర స్థాయికి ఎంపికైనవారితో ఎమ్మెల్యే చింతాప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి అర్బన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : సైన్ అండ్ టెక్నాలజీతోనే దేశం పురోగాభివృద్ధి సాధిస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో మూడు రోజుల పాటు జరిగిన జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన శనివారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనల్లో జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సైన్ అండ్ టెక్నాలజీని ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ప్రదర్శనలో 14 విద్యార్థి ఎగ్జిబిట్లు అత్యుత్తమ ప్రతిభ కనబర్చగా, తొమ్మిది ఇన్‌స్పైర్ అవార్డులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. ప్రదర్శనలో ఎంపికైన విద్యార్థులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. డీఈవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, మాజీ సైన్స్ అధికారి విజయ్‌కుమార్, ఎంఈవోలు విద్యాసాగర్, జాకీర్‌హుస్సేన్, భీంసింగ్, విద్యాసంస్థల అధినేత సోలోమాన్‌రెడ్డి, అబ్జార్వర్ సుబ్రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా లక్ష్మయ్య



ఆలయ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

పుల్‌కల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలోని పురాతనమైన శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయ కమిటీ కొత్త పాలకవర్గం కొలువుదీరింది. ఈ మేరకు శనివారం ఆలయ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన భానూరి లక్ష్మయ్య, మన్నె నర్సింలు, జంగిలి మల్లమ్మ, తిమ్మారెడ్డిగారి అంజిరెడ్డి, రోళ్లపాటి సత్యనారాయణ, ఎక్స్ అఫిషియో మెంబర్గా ఆలయ అర్చకులు మహరాజుల రామకృష్ణ శర్మలచే దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు ఆలయ మండపంలో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డైరెక్టర్లందరూ భానూరి లక్ష్మయ్యను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. నూతన పాలకవర్గాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు, స్థానికులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

'వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

జహీరాబాద్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటుచేసే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త, వికాసతరంగిణి అధ్యక్షుడు అల్లాడి వీరేశంగుప్తా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో వికాసతరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన వైద్యశిబిరానికి తరలివచ్చిన మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.

తూప్రాన్‌లో ప్రజాపాలన విజయోత్సవ ప్రదర్శన

తూప్రాన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం ప్రజాపాలన విజయోత్సవ కళా ప్రదర్శనలు నిర్వహించారు. కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి ఆదేశాలతో మండలంలోని తూప్రాన్, నర్సంపల్లి, వెంకటరత్నాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను సారధి కళాకారులచే కళా ప్రదర్శనలు నిర్వహించారు. వెంకటరత్నాపూర్‌లో పంచాయతీ కార్యదర్శి కళ్యాణి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.